# పేరుకే నియోజకవర్గ కేంద్రం..

- మునుగోడులో కనీసం ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలు లేవు
- 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని వేడుకోలు

మునుగోడు : పేరుకు నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ మునుగోడులో ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కరువయ్యాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అయినా మునుగోడు రూపురేఖలు మారిపోతాయని ఇక్కడి ప్రజలు ఆశ పడ్డారు. కానీ ప్రజలు అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగలేదు. ఉప ఎన్నిక సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మునుగోడు అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, లింక్ రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారే తప్ప ఇతర అభివృద్ధి పనులు జరగలేదు.

**హామీలన్నీ చండూరు, చౌటుప్పల్ మండలాల్లో అమలు..**

నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ ఏ ఒక్క ప్రభుత్వ ప్రధాన కార్యాలయం కూడా మునుగోడులో లేదు. ఎస్టీఓ, పోలీస్ సర్కిల్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నియోజకవర్గ ఎన్నికల విభాగం సెక్షన్, డిగ్రీ కళాశాలతోపాటు ఇతర ప్రధాన కార్యాలయాలు అన్నీ చండూరులోనే ఏర్పాటు చేశారు. అంతేకాకుండా రెవెన్యూ డివిజన్‌ను చండూరులోనే ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇటీవల రెండు చేనేత క్లస్టర్‌లు మంజూరు కాగా ఆ రెండింటినీ నూతనంగా ఏర్పాటైన గట్టుప్పల్ మండల కేంద్రంతోపాటు అదే మండలంలోని తేరట్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసేందుకు శంస్థాపనలు చేశారు. 100 పడకల ఆస్పత్రిని ఇక్కడే ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రి జగదీశ్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి విన్నవించారు. అయినా 100 పడకల ఆస్పత్రిని చౌటుప్పల్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.


మునుగోడు మండల కేంద్రం

**మునుగోడు మండలానికి మొండి చేయి..**

మునుగోడులో ఎమ్మెల్యే భవనం, పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం తప్ప మరే ఇతర కార్యాలయం లేదు. 1957లో నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటైన నాటినుంచి కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ పార్టీలకు చెందినవారు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. కానీ అందులో ఏ ఒక్కరు కూడా మునుగోడు అభివృద్ధిపై దృష్టి పెట్టలేదు. కనీసం ఇప్పటివరకు ఇంటర్ కళాశాల ఏర్పాటు చేయలేదు. అంతేకాకుండా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు పెద్ద ఆస్పత్రి కూడా లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి పంపుతున్నారు. ఎలాంటి సాగు నీటి వనరులు లేని మునుగోడు మండలంలోని దాదాపు 15 గ్రామాలను ఆనుకుని పెద్ద వాగు ఉన్నప్పటికీ ఆ వాగు నీటిని చెరువులకు మళ్లించడం లేదు. మునుగోడుతో పాటు పలివెల, కొరటికల్ గ్రామాల్లో చేనేత కార్మికులు అధికంగా ఉన్నప్పటికీ చేనేత క్లస్టర్ ఏర్పాటు చేయలేదు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని మునుగోడు మండలంలో ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలు, చేనేత క్లస్టర్, 100 పడకల ఆస్పత్రి నిర్మాణం, పలివెల ఫీడర్ చానల్ అభివృద్ధి చేసి చెరువుల్లో నీరు నింపేందుకు కృషి చేయాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

**ఆస్పత్రిని మునుగోడులో నిర్మించాలి**

ఉప ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం 100 పడకల ఆస్పత్రిని నియోజకవర్గానికి మంజూరు చేసింది. దానిని మునుగోడులో నిర్మించాలని మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిలకు విన్నవించాం. అదేవిధంగా ఇంటర్, డిగ్రీ కళాశాలలు మంజూరు చేయించాలని కోరాం.



– నారబోయిన స్వరూపరాణి, జెడ్పీటీసీ మునుగోడు

**అభివృద్ధిపై ఎమ్మెల్యే శ్రద్ధ చూపాలి**

పేరుకు నియోజకవర్గ కేంద్రమైనా కనీసం పెద్ద ఆస్పత్రి లేదు. పేద విద్యార్థులు చదువుకునేందుకు కళాశాలలు లేవు. ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలను చండూరులో కొనసాగిస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మునుగోడుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి చేయాలి.



– మిర్యాల వెంకన్న, సర్పంచ్ మునుగోడు

# గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలి

నార్కట్‌పల్లి : ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని నెమ్మాని గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, రూ.25 లక్షల వ్యయంతో ఎస్సీ, బీసీ, కమ్యూనిటీ హాల్‌లు, పద్మశాలీ భవనం, నార్కట్‌పల్లి పట్టణంలో రూ.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ నార్కట్‌పల్లి పట్టణంలో రోడ్డు వెడల్పు కార్యక్రమం త్వరలో చేపట్టనున్నట్లు వివరించారు. మండలానికి జూనియర్ కళాశాల మంజూరైందని తెలిపారు. వచ్చే ఏడాది తరగతులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ డిపో ఎత్తి వేసే ప్రసక్తి లేదని పేర్కొన్నారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి వారు ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు గంట్ల నర్సిరెడ్డి, దూదిమెట్ల స్రవంతివెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, చిరుమర్తి యాదయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞాపురం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లిలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే

# దళితులను దగా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం


నినాదాలు చేస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ టూటౌన్ : గత ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రభుత్వం దళితులను దగా చేసిందని బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ ఆర్. ప్రదీప్‌కుమార్ అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని గురువారం బీజేపీ కార్యాలయం నుంచి మర్రిగూడ బైపాస్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు ఇస్తానని సీఎం మభ్యపెడుతున్నారని ఆరోపించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతెపాక సాంబయ్య, జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్, నాయకులు గార్లపాటి జితేంద్రకుమార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, చర్లపల్లి గణేశ్, గాలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### ఉచిత వైద్యశిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

నల్లగొండ టౌన్ : నాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక నాగం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ ఆర్.ప్రదీప్‌కుమార్, గోలి మధుసూదన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. నాగం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, డాక్టర్లు సోంబాబు, శ్రావన్‌కుమార్‌రెడ్డి, సందీప్‌గౌడ్, స్వప్న, కనకయ్య పాల్గొన్నారు.

### టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నకిరేకల్ : టీఎస్ యూటీఎఫ్ 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని నకిరేకల్‌లో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆసంఘం సీనియర్ నాయకుడు రవీందర్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి ప్రతినిధి పండుగ తిరుమలయ్య, మండలాల అధ్యక్ష కార్యదర్శులు తాటిపాముల నర్సింహమూర్తి, శ్రీనివాస్, రఫీ, శంకర్, ఆర్ రాకేష్, భద్రయ్య, ఉపేందర్, జయసాగర్ పాల్గొన్నారు.

మర్రిగూడ : టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షురాలు పులిపాటి పరమేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, కోశాధికారి యాదయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కె.భిక్షమయ్య, కె.జనార్దన్ పాల్గొన్నారు.

### సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

కనగల్ : విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతోనే సమ్మెకు వెళ్తున్నట్లు కనగల్ ట్రాన్స్ కో ఏఈ రాజశేఖరచారి తెలిపారు. ఈ నెల 17నుంచి నిర్వహించనున్న విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం మండల కేంద్రంలో టీజేఎసీ ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేతన సవరణ, ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్, కార్మికుల క్రమబద్ధీకరణ సమస్యలను ప్రభుత్వం, యాజమాన్యం పట్టించుకోకపోవడంతో 31న సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల జగన్మోహన్‌రెడ్డి, నాగయ్య, అంజల్‌రావు, ఎల్లేష్, శ్రీనివాస్, నాగేష్, జానయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### డ్రెయినేజీ పనుల పరిశీలన

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని 25వ వార్డులో చేపడుతున్న డ్రెయినేజీ పనులు త్వరగా పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. డీవీకే రోడ్డులోని గంధంవారిగూడెం, తదితర కాలనీల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ ఆస్తి పన్ను, కులాయి బిల్లులు చెల్లించి ప్రజలు పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీ ఉందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట స్థానిక కౌన్సిలర్ జూలకంటి ధనలక్ష్మి, మున్సిపల్ ఈఈ రాములు, డీఈలు అశోక్, నరసింహారెడ్డి, వెంకన్న, ఏసీపీ నాగిరెడ్డి, ఏఈ దిలీప్, ప్రవీణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మూర్తు జాఅలీ తదితరులు ఉన్నారు.

### చికిత్స పొందుతూ ఇద్దరు మృతి

నకిరేకల్ : మండలంలోని తాటికల్ శివారులో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో గాయపడిన ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. తాటికల్ గ్రామానికి చెందిన తుంగతుర్తి పరిపూర్ణచారి(35) ఈ నెల 11న నల్లగొండ నుంచి బైక్‌పై స్వగ్రామం వస్తుండగా తాటికల్ బ్రిడ్జిపై టాటా సుమో ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. అతడు నల్లగొండలో చికిత్సపొందుతూ గురువారం మృతిచెందారు. ఇదే గ్రామానికి చెందిన మెగిలి వెంకన్న(40) బుధవారం చెరువులో చేపలను తీసుకుని తన టీవీఎస్ ఎక్సెల్‌పై ఆర్లగడ్డగూడేనికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. అతడు కూడా నల్లగొండలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐలు శంకర్, గోపి తెలిపారు.

### 'విగ్రహం ఏర్పాటు ఎన్నికల మాయాజాలం'

నకిరేకల్ : డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుతో దళితుల జీవితాలు మారిపోతాయా, ఇది కేసీఆర్ ఎన్నికల మాయాజాలమే అని కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్ అన్నారు. నకిరేకల్‌లో గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా 17 వేల దళిత కుటుంబాలు ఉంటే ఇప్పటివరకు 100 కుటుంబాలకు మాత్రమే దళిత బంధు ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు యూసఫ్, గార్లపాటి రవీందర్‌రెడ్డి, రాజశేఖర్ గౌడ్, విక్రమ్, వంటిపాక సతీష్, మహేష్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీపీ మండల్ సేవలు మరువలేనివి


చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు

నల్లగొండ టౌన్ : బీపీ మండల్ బీసీలకు చేసిన సేవలు మరువలేనివని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ కొనియాడారు. గురువారం బీపీ మండల్ వర్ధంతి సందర్భంగా స్థానిక గడియారం సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ క్రిమీలేయర్ విధానాన్ని రద్దు చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంగూరు నారాయణయాదవ్, కాశీరాములుయాదవ్, పర్వతాలు, ఆమంచి అంజయ్య, రమణముదిరాజ్, ప్రసన్నకుమార్, బత్తుల శ్రీనివాస్, వెంకన్న, కనకరాజు, మామిడి పద్మ, శంకర్‌దుర్గ, కీర్తి శ్రీనివాస్, కోటయ్య, రాజకొండగిరి, హరి తదితరులు పాల్గొన్నారు.

**బీసీ సంఘం ఆధ్వర్యంలో..**

బీపీ మండల్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గురువారం స్థానిక గడియారం సెంటర్‌లో బీసీ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, నల్ల సోమమల్లయ్య, నేలపట్ల సత్యనారాయణ, కేశబోయిన శంకర్‌ముదిరాజ్, గుండా కోటప్ప, శంకరాచారి, పన్నాల గోపాల్‌రెడ్డి, పాలడుగు నాగార్జున, రాములు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం పోరాడుదాం

నల్లగొండ టౌన్ : పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడుదామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సామాజిక న్యాయ వారోత్సవాల సందర్భంగా స్థానిక అంబేద్కర్ భవన్ నుంచి కలెక్టరేట్ వరకు సీఐటీయూ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉన్న అన్నిరకాల పీడన, దోపిడీల నుంచి ప్రజలకు విముక్తి కల్పించడం కోసం సీఐటీయూ పోరాడుతుందన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, పరిపూర్ణాచారి, నారబోయిన శ్రీనివాస్, దండెంపల్లి సత్తయ్య, కానుగు లింగస్వామి, పోలె సత్యనారాయణ, భీమగాని గణేశ్, సాగర్ల యాదయ్య, పెరిక కృష్ణ, పల్లె నగేష్, సత్తయ్య, రమేష్, లింగయ్య పాల్గొన్నారు.


పాదయాత్ర చేస్తున్న సీఐటీయూ నాయకులు

# బీసీలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న బీజేపీ


కరపత్రాలు అందజేస్తున్న భవాని ప్రసాద్


చిట్యాల : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీలకు రాజకీయంగా అధిక ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండ భవానిప్రసాద్ అన్నారు. చిట్యాల మండలంలోని వెంబావి గ్రామంలో గురువారం పల్లె పల్లెకు ఓబీసీ–ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం బీసీలకు కేటాయించిన పదవులు, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లపు బుద్ధుడు, నకిరేకల్ నియోజకవర్గ ఓబీసీ మోర్చా కన్వీనర్ గరిషె రవికాంత్, మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నర్సింహ, గ్రామ బూత్ అధ్యక్షుడు సిద్దగోని అశోక్, పామనగుండ్ల వెంకన్న, కొంపెల్లి శ్రీశైలం, గురిజ వెంకన్న, ఓర్సు లింగయ్య, కృష్ణారెడ్డి, గుండు లింగస్వామి పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

కట్టంగూర్ : ఉపాధిహామీ చట్టాన్ని పరిరక్షించుకునేందుకు వ్యవసాయ కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం రావాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య పిలుపునిచ్చారు. గురువారం కట్టంగూర్ మండలంలోని చెర్వు అన్నారం గ్రామంలో ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనులను ఆయన పరిశీలించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి ఉపాధిహామీ పథకానికి బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతోందని విమర్శించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు, జిల్లా సహాయ కార్యదర్శి సీహెచ్.లూర్దు మారయ్య, మండల అధ్యక్షుడు ఇటుకాల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

# జీవన విధానంలో యోగా ఒక భాగం


మెడిటేషన్ చేస్తున్న విద్యార్థులు


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జానకిదేవి

రామగిరి (నల్లగొండ) : ధ్యానం వల్ల అనేక ప్రయోజనాలు చేకూరుతాయని జీవన విధానంలో యోగా ఒక భాగం అని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జానకి దేవి అన్నారు. గురువారం హార్ట్ ఫుల్‌నేస్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సౌజన్యంతో ఏర్పాటుచేసిన యోగా మహోత్సవ ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యోగాతో ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని అన్నారు. ఏం రాంచంద్రారెడ్డి, శ్రీవిద్య, ఎస్ జోగారెడ్డి, యోగా ట్రైనర్ ఇన్ రాజశేఖర్‌రెడ్డి కోఆర్డినేటర్ శ్రీ రామదాసు వెంకటాచారి పాల్గొన్నారు.

# రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం


కనగల్ : చర్లగౌరారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల


నకిరేకల్ : మంగళపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్ : బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్, చందుపట్ల, మంగళపల్లి, తాటికల్, చందంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పీఏసీఎస్, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, తాటికల్, కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్లు పల్‌రెడ్డి మహేందర్ రెడ్డి, బోళ్ల వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరావు, ఏపీడీ మోహన్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం ప్రభాకర్, మంగళపల్లి సర్పంచ్ ప్రగడపు నవీన్‌రావు, రైతు, దళిత బంధు కో ఆర్డినేటర్లు సామ శ్రీనివాస్‌రెడ్డి, దైద పరమేషం తదితరులు పాల్గొన్నారు.

**కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

కనగల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చర్లగౌరారం, దర్వేశిపురం, పర్వతగిరి, కనగల్, బుడుమర్లపల్లి, లచ్చుగూడెం, తేలకంటి గూడెం, తిమ్మన్నగూడెం, ఎం.గౌరారం, తుర్కపల్లి, చెట్లచెన్నారం, శేరి లింగోటం గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి నర్సిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, ఏఓ అమరేందర్‌గౌడ్, పీఏసీఎస్ సీఈఓ రాంచంద్రరెడ్డి, ఏపీఎం నరహరి తదితరులు పాల్గొన్నారు.


కట్టంగూర్ : చెర్వుఅన్నారంలో ఐకేపీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య

**కట్టంగూర్ మండలంలో..**

కట్టంగూర్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములుయాదవ్ అన్నారు. మండలంలోని బొల్లేపల్లి, కురుమర్తి, చెర్వుఅన్నారం, గార్లబాయిగూడెం, మల్లారం, దుగినవెల్లి, కల్మెర, పరడ, నారెగూడెం గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి వారు ప్రారంభించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, తహసీల్దార్ దేశ్యానాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, ఎంపీడీఓ సునిత, ఏఓ శ్రీనివాస్, ఏపీఎం చెవుగోని వినోద, సర్పంచ్ గుర్రం సైదులు, ఎంపీటీసీ పాలడుగు హరికృష్ణ తదితరులు ఉన్నారు.


కేతేపల్లి : కొర్లపహాడ్‌లో ..

**కేతేపల్లి మండలంలో..**

కేతేపల్లి : మండలంలోని భీమారం, తుంగతుర్తి, కొప్పోలు, చీకటిగూడెం, కొర్లపహాడ్ గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, వైస్ ఎంపీపీ మాధవి, ఎంపీటీసీ ఎడ్ల సంధ్య, ఆయా గ్రామాల సర్పంచులు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, కొండ సరితసైదులు, కోట వెంకటేశ్వరావు, ఎడ్ల పార్వతమ్మ, అశ్విని, ఐకేపీ ఏపీఎం బి.యాదమ్మ, పీఏసీఎస్ సీఈఓ వి.నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహనీయుల జయంతి ఉత్సవాలు

చండూరు(గట్టుప్పల) : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావ్ పూలే, బాబు జగ్జీవన్‌రామ్, మహనీయుల జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం గట్టుప్పల మండల కేంద్రంలో సర్పంచ్ ఇడెం రోజా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడెం కైలాసం, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎండీ షఫీ, శంకరయ్య, భీమగాని మల్లేశం, చిలువేరు దుర్గయ్య, లింగస్వామి, రాజశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.


విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచు రోజా

**అంబేద్కర్‌కు నివాళి**

రామగిరి(నల్లగొండ) : అంబేద్కర్ జీవితాన్ని విద్యార్థులు పఠనం చేయాలని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా గురువారం ఎన్జీ కళాశాలలో సిబ్బందితో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నవ భారతానికి పునాది అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ మునీర్, అధ్యాపకులు డాక్టర్ శీలం యాదగిరి, యాదగిరిరెడ్డి, కృష్ణకౌండిన్య, డాక్టర్ సీతారామ్ రాథోడ్, కె.ప్రవీణ్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్‌గౌడ్, డాక్టర్ నారాయణరావు, ఏమ్.వెంకట్‌రెడ్డి, డాక్టర్ బాలస్వామి, నాగుల వేణు, డాక్టర్ ఎస్.దీపిక, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### 'నిరాశకు గురవుతున్న కార్యకర్తలు'

మర్రిగూడ : మునుగోడు నియోజకవర్గంలో నాయకుల మధ్య ఐకమత్యం లేకపోవడంతో కార్యకర్తలు నిరాశకు గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులంతా ఐక్యంగా ఉండి కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకుండా క్యాడర్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతయ్య, ఆనందరావు, కృష్ణయ్య, సిరిపంగి శ్రీనివాస్, వెంకటేష్, సుధాకర్, కిరణ్, రాజు, కొట్టం శ్రీనివాస్, నర్సింహ, యాదయ్య, శంకర్, జంగయ్య, ఎండీ.నజీర్, రాజునాయక్, క్రాంతి కుమార్, రాము, జీవన్, నాగార్జున, రాజు పాల్గొన్నారు.

### 'కంటి వెలుగు' ప్రారంభం

చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ఇడెం రోజా గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### చలివేంద్రాలు ప్రారంభం

చిట్యాల : పట్టణంలోని కనకదుర్గ సెంటర్‌లో గురువారం మేకల యాదగిరిగౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శివగౌడ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ నటరాజ్, చొల్లేటి ఉమాశంకర్, సిలివేరు శేఖర్, కందాటి కృష్ణారెడ్డి, చొల్లేటి శ్రీకాంత్, పబ్బతి నరేందర్ పాల్గొన్నారు.

**టోల్‌ప్లాజా వద్ద ..**

కేతేపల్లి : మండలంలోని కొర్లపహాడ్ శివారులో గల టోల్‌ప్లాజా వద్ద జీఎమ్మార్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక ఎస్ఐ ఎం.అనిల్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఏఐ ప్రతినిధి సతీష్, టోల్ మేనేజర్ రమేష్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

### మహిళలకు అవగాహన

చిట్యాల : కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ భూమయ్య కోరారు. చిట్యాలలో గురువా రం మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ పథకంపై మహిళలకు నిర్వహించిన అవగాహన కా ర్యక్రమంలో ఆయన మాట్లాడారు. వీరనారా యణ, యాదయ్య, వెంకటేష్, నరేష్, రషీద్, యాదగిరి, నాగశివ, వహీద్ పాల్గొన్నారు.

### ఇంటింటికీ టీడీపీ

కేతేపల్లి : కాసనగోడు గ్రామంలో ఇంటింటికీ టీడీపీ కార్యాక్రమాన్ని గురువారం టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలువురికి టీడీపీ సభ్యత్వాలు అందజేశారు. అనంతరం ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య, నక్క రాంబనేష్, దోనాల శ్రీనివాస్‌రెడ్డి, బాదిని భిక్షంగౌడ్, శ్రీరాములు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కనగల్ : తేలకంటిగూడెం గ్రామానికి చెందిన వట్టికోటి అంజయ్యకు మంజూరైన రూ.32 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం సర్పంచ్ రాంబాబు అందజేశారు. ఆయన వెంట వార్డు సభ్యులు ఉన్నారు.

### బహుమతుల పంపిణీ

నల్లగొండ రూరల్ : భారత రాజ్యాంగం దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిందని జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి బి. దీప్తి అన్నారు. గురువారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆమె మాట్లాడారు. అంతకుముందు వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్, దేవవాని, జ్యోతి, ఎన్ఎస్ఎస్ పీఓ సరిత, శైలజ, వనజ తదితరులు పాల్గొన్నారు.


బహుమతులతో విద్యార్థినులు